

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 25, జూన్ 2025

4 పేజీలు




# తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

### రానున్న ఐదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తిరుపతి

### స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్లతో సమావేశమైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





తిరుపతి, జూన్ 24 (మనం న్యూస్) రానున్న ఐదేళ్లలో తిరుపతి జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్చిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ తుడా భివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతామని తుడాకు కావలసిన సహాయ సహకారాలను తమ విద్యాలయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రైల్వేస్టేషన్ లు, జాతీయ రహదారులు, సముద్ర మార్గం కూడా ఉందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు తిరుపతి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. అంతకు మునుపు విద్యాలయం ప్రొఫెసర్లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని సాధనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్చిట్టక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్,ఆర్చిట్టక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అర్బన్ డిజైన్ కోఆర్డినేటర్ డాక్టర్ కార్తీక్, స్కాలర్ సుమంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వినాయక స్వామి వారిని దర్శించుకున్న న్యూఢిల్లీ కేంద్రీయ విద్యాలయ కమిషనర్ శ్రీనిధి పాండే

చిత్తూరు జిల్లా/ కాణిపాకం మనం న్యూస్ జూన్ 24: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న కేంద్రీయ న్యూఢిల్లీకి చెందిన విద్యాలయ కమిషనర్ శ్రీ నిధి పాండే స్వామివారిని మంగళ వారం దర్శించుకున్నారు. వీరికి స్వాగతం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని దేవస్థానం ఈవో పెంచల కిషోర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ డిప్యూటీ కమిషనర్ కేంద్రీయ విద్యాలయ, మనోజ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ కేంద్రీయ విద్యాలయ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# టి.బి. ముక్త్ భారత్ అభియాన్ విజయవంతం చేద్దాం





### ఉప సర్పంచ్ శ్రీనివాసులు.

గుర్రంకొండ. జూన్ 24, మనము న్యూస్:దేశవ్యాప్తంగా ట్యూబర్క్లోసిస్ (టి.బి.) నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే మనందరి బాధ్యత అని ఏళ్ళుట్ల ఉప సర్పంచ్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 100 రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గుర్రంకొండ మండలంలోని ఈ. పసల వాండ్ల పల్లి గ్రామంలో నిర్వహించిన 104 సేవలలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఇది జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జరిగింది డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి లు నిర్వహించడం జరిగింది.కార్యక్రమ వివరాలు:గ్రామస్థుల మధ్య టి.బి. వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు.ముఖ్యంగా పొగత్రాగేవారు, మద్యం సేవించే వారు, గతంలో టి.బి. వచ్చినవారు, హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యక్తులు, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువగా ఉన్నవారు, గర్భిణులు, మరియు షుగర్ ఉన్నవారు వంటి టి.బి.కు లోనయ్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారిని గుర్తించారు.ఈ వ్యక్తులకు గళ్ళ పరీక్షలు, ఛాతీ ఎక్స రే పరీక్షలు నిర్వహించారు. ఎవరైనా టి.బి. పాజిటివ్ గా తేలితే, వారికి ఆరు నెలల ఉచిత చికిత్స అందించబడుతుంది.రోగుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు:చికిత్స సమయంలో టి.బి. బాధితుని బ్యాంక్ ఖాతాలో ప్రతి నెలా రూ. 1000/- జమచేయబడుతుంది.వారు మంచి పోషకాహారం తీసుకునేందుకు న్యుట్రిషన్ కిట్ కూడా అందించబడుతుంది.ఇందులో భాగంగా ఒక టి. బి. వ్యాధి గ్రస్తునికి ఉప సర్పంచ్ చేతుల మీదుగా అనుబంధ పోషకాహర కిట్ పంపిణీ చేశారు. ఈ కిట్ లో ఒక కేజీ బెల్లం, ఒక కేజీ రాగి పిండి, రెండు కేజీలు గోధుమ పిండి, కందిపప్పు అర కేజీ, అర లీటర్ నూనె, కోడిగుడ్డులు ఉంటాయి.

అవగాహన ర్యాలీ: అంతేకాకుండా, గ్రామస్థులలో మరింత చైతన్యం కలిగించే ఉద్దేశంతో నినాదాలు చేస్తూ, ప్లకార్డు ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా టి.బి. నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీఎచ్ఓ సుజనా, 104 ఆరోగ్య సిబ్బంది, మరియు ఆశా కార్యకర్త రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి ప్రజలు పాల్గొన్నారు.సందేశం: టి.బి. నిర్మూలన సాధ్యమే. అందుకు ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అవగాహన పెంచుకొని, శుభ్రమైన జీవనశైలిని అనుసరించి టి.బి. నిర్మూలనలో భాగస్వాములు కావాలి.



## శ్రీకాళహస్తి బీసీ హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్తో అశ్వస్థత.

### ఏరియా ఆసుపత్రి లో విద్యార్థులకు చికిత్స.

శ్రీకాళహస్తి, జూన్ 24,మనం న్యూస్: శ్రీకాళహస్తి బీసీ బాలుర హాస్టల్లో 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో అస్వస్థతకు గురయ్యారు.మంగళవారం యథావిధిగా హాస్టల్లో టిఫిన్ చేసి పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు. శుక్రవారం నాటి ఇడ్లి పిండితో చేసిన ఇడ్లిని మంగళవారం విద్యార్థులకు పెట్టడం తో విద్యార్థులు అశ్వస్థతకు గురైనట్లు సమాచారం. వీరిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, వైయస్సార్సీపి బీసీ నాయకుడు వద్ల తాంగల్ బాలాజీ రెడ్డి చిన్నారులను పరామర్శించారు. అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను చిన్నారులకు అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులను పరామర్శించారు.

# కొనసాగుతున్న యనమల మంద విద్యార్థులు నిరాశన



వెదురుకుప్పం మనం న్యూస్ జూన్ 24:వెదురు కుప్పం మండలం యనమలమంద పంచాయతీ., యనమలమంద హెచ్ డబ్ల్యు.ఒకటి నుండి ఐదు వరకు 55 మంది, 6 నుండి 8 వరకు 45 మంది, విద్యార్థులు, ఎంపీయుపి స్కూల్ లోవిద్యనభ్యసిస్తున్నారు.ఇదే గ్రామం నుండి 9 10 తరగతి విద్యార్థులు 30 మంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆళ్లమడుగులో విద్యను అభ్యసిస్తున్నారు.ప్రస్తుత విద్యా విధానంలోని మార్పుల వల్ల సదరు ఎంపీయుపి పాఠశాలను ఐదవ తరగతి వరకు కుదించి.6 7 8 తరగతి లను ఆలమడుగు ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు.యనమల మంద హెచ్ డబ్ల్యు నుండి ఆలమడుగు ఉన్నత పాఠశాలకు దాదాపు 5 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి.ఈ గ్రామంలో 99 శాతం మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారు.ఈ గ్రామం నుండి 100 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఐదు కిలోమీటర్ల దూరం పిల్లల్ని పంపడానికి ఇబ్బంది పడుతున్నారు.ఈ ఐదు కిలోమీటర్ల లోపు ఆకతాయిలాగడాలు ఎక్కువ ఉన్నట్టు సమాచారం.పొరపాటున బస్సు రిపేర్ అయితే ఐదు రోజుల వరకు బస్సు ప్రయాణం చేయలేరు.సౌకర్యవంతమైన రోడ్డు నిర్మాణం లేదు.పిల్లలు భయాం దోళనకు గురి అవుతున్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలను కొనసాగించాలి, లేదంటే ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల ఆవేదన.స్థానిక కూటమి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, గౌరవ జిల్లా కలెక్టర్ గారి ద్వారా, దీనికి చక్కటి పరిష్కార మార్గం చూపిస్తామని, హామీ ఇచ్చిన.ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జి డి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు చందు, కృష్ణ, సమీర్ మరియు జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా డాక్టర్ గుండ్రా తి. వెంకట నారాయణ గౌడ్

బంగారుపాళ్యం. జూలై 24 మనం న్యూస్: చిత్తూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ.శ్రీ డా"గుండ్రాతి వెంకట నారాయణ గౌడ్ మంగళవారం చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందచేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేస్తున్న చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు టిడిపి యువ నాయకుడు బుసా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం ఉపాధ్యక్షుడు యాలపల్లి ధీనదయాళగౌడ్, జిల్లా యువజన సంఘం ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్ గౌడ్, పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి సభ్యులు కొత్తపల్లి రెడ్డెప్ప గౌడ్, చిత్తూరు నగర ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు అపరాల వినోద్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల గోపి గౌడ్, కోశాధికారి గెడ్డం గజేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులు కోదండగౌడ్,ఉపకార్యదర్శి అపరాల సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జడ్పీ బాలికోన్నత పాఠశాల ను డివైఈవో వై.లోకేశ్వర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



కలికిరి జూన్ 24 మనం న్యూస్ :అన్నమయ్య జిల్లా మదనపల్లి డివిజనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డివైఈవో) వై. లోకేశ్వర్ రెడ్డి మంగళవారం ఉదయం కలికిరి పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ప్రగతిని, శైక్షణిక ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలపై, విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. జూలై 5న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "మెగా పేరెంట్స్ కమిటీ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది కి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తల్లికి వందనం పథకం పై వ్యాసరచన , వక్తృత్వ ,క్విజ్, డ్రాయింగ్/ పెయింటింగ్ తదితర పోటీలు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల అటెండెన్స్ ఉదయం 9:30 లోపు నమోదు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సెలవులపై ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.సాధారణ సెలవులు ఒకరోజు ముందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉదయం 9:00 లోపు మరియు సాయంత్రం 4:00 తర్వాత నమోదు చేయాలని స్పష్టం చేశారు.

ఈ నిబంధనలు పాటించనట్లయితే సంబంధిత సిబ్బందికి ఆ రోజు సెలవుగా పరిగణించబడుతుందని ఆయన హెచ్చరించారు. విద్యాశాఖ కమిషనర్ విజయరామారావు ఆదేశాల ప్రకారం, ప్రతి రోజు అటెండెన్స్ పై స్వయంగా కమీషనరే సమీక్ష చేయనున్నట్లు డివైఈవో పేర్కొన్నారు.

ఈ తనిఖీలో మండల విద్యాశాఖ అధికారి కరీముల్లా , పాఠశాల ప్రధానోపాధ్యాయినితో పాటు పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఢిల్లీలో రాష్ట్రపతి, ఎన్ఐఏ డైరెక్టర్ ద్వారా అవార్డులు పొందిన పలమనేరు విద్యార్థులు

పలమనేరు జూన్ 23 మనం న్యూస్: నిన్న ఢిల్లీలో రాష్ట్రపతి విజ్ఞాన్ భవన్లో జరిగిన సీఎంఏ కాన్వకేషన్ లో పలమనేరు కు చెందిన రిషబ్ ఆల్ ఇండియా 1 వ ర్యాంకు మరియు శశి శ్రీనివాస్ ఆల్ ఇండియా 11 ర్యాంక్ సాధించిన సందర్భంగా రాష్ట్రపతి మరియు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ జనరల్ డైరెక్టర్(%చీ×ూ%) సదానందచే ఈ అవార్డులు అందుకోవడం జరిగింది ఈ ఇద్దరు విద్యార్థులు ఎల్కేజీ నుండి సీఏ సీఎం ఏ వరకు 8 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి కలకత్తా చెన్నై ఢిల్లీ వంటి నగరాలలో ప్రముఖులచే సన్మానాలు పొందారు ఇప్పుడు ఇద్దరూ మంచి కంపెనీలలో ఇంటర్వ్యూలలో పోటీని తట్టుకొని ఉద్యోగాలు సంపాదించారు ఇద్దరూ మంచి ర్యాంకులు సాధించడం పట్ల పలమనేరు ప్రముఖులు శ్రేయోభిలాషులు ప్రశంసించారు.

### అనుమతి లేని వాహనాలు నడిపితే

# చట్టపరమైన చర్యలు తప్పవు: సీఐ కృష్ణమో హన్

**పూతలపట్టు జూన్24(మనం న్యూస్): పూతలపట్టు మండలంలోని కొన్ని**

**వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్ ల పై స్పెషల్ డ్రైవ్..!!లి**

**సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు తప్పవు**

**అనధికారికంగా సైరన్లు వినియోగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం పూతలపట్టు సీఐ కృష్ణమోహన్:**

జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్ ఆదేశాలు మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారుపూతలపట్టు నేషనల్ హైవే కావడంతో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామ పూతలపట్టు సీఐ కృష్ణమోహన్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేయడం తెలిసిన విషయమే 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని సి ఐ తెలిపారు. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుందని సిఐ కృష్ణమోహన్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాహనాలను

# మామిడి రైతులకు గిట్టుబాటు ధరఇవ్వాలి

**మహాధర్నా విజయవంతం :వై ఆర్ సి పి మహిళా నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి**

పూతలపట్టు జూన్ 24(మనం న్యూస్):పూతలపట్టు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్ ఆధ్వర్యంలోమంగళవారం బంగారుపాళ్యం నందు నిర్వహించిన మామిడి రైతుల మహా ధర్నా విజయవంతం అయిందని వైఎస్సిపి మహిళా నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి కొనియాడారుబంగారుపాలెం మార్కెట్ యార్డ్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించాలనుకున్న ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో రోడ్డుపై మహా ధర్నా నిర్వహించాము పూతలపట్టు మండలం నుండి పెద్ద సంఖ్యలో రైతులు అభిమానులు కార్యకర్తలు హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారుదేవుడి అనుగ్రహంతో పూతలపట్టు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ మురళీమోహన్ రైతుల కోసం పోరాడాలని పార్టీ కిరైతులకు ఎలాంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారుపార్టీ ఎమ్మెల్యే అయి ఉండొచ్చు కానీ అన్ని పార్టీలకు ఈ నియోజకవర్గానికి మీరే ఎమ్మెల్యేలని అది గుర్తించుకుని రైతుల కోసం పాటుపడి వారికి మద్దతు ధర ఇప్పించి వలసిన అవసరం ఎంతో ఉందని ఆమె కోరారు పార్టీ అభిమానంతో పూతలపట్టు మండల నలుమూలల నుంచి ఆమెపై నమ్మకం ఉంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ఆమె కృతజ్ఞతలు



తెలియజేశారుపూతలపట్ట మండల వైసీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ యాడ్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే నాయకులు ధర్నా

**రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి**
**రైతుల గోడు ప్రభుత్వానికిశాపం.**
**ఐదు మండలాల వైయస్సార్ పార్టీ కన్వీనర్లు మాజీ ఎమ్మెల్యేలు భారీ ఎత్తున ర్యాలీ ధర్నా**

బంగారుపాళ్యం జూన్ 24 మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల కేంద్రంలో... రాష్ట్ర వైఎస్సార్సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.... మామిడి మార్కెట్ యార్డ్ వద్ద పూతలపట్టు నియోజకవర్గ ఐదు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు ధర్నా. తోతాపూరి మామిడి కాయ రేటు రోజురోజుకి పడిపోవడంతో, కేజీ రెండున్నర రూపాయల రేటుతో పలకడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ. మామిడి రైతులని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వం చెప్పిన విధంగా 8 రూపాయలు చెల్లించాలని, అదనంగా ప్రభుత్వం ఇచ్చే 4 రూపాయలతో పాటు, మొత్తం రైతులకు 12 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రైతుల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి నిర్ణయాలు తీసుకున్నదని, రైతు బాగుపడాలి రైతుకు న్యాయం చేయాలి మామిడికాయ ఒక గిట్టుబాటు ధర రావాలి అంటూ మీడియా ముందు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ మహిళా కార్యదర్శి గౌహుతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో రైతుల పరిస్థితి ఈ రోజు చూస్తుంటే. తోతాపురి మామిడి ధర ఎప్పుడూ లేని విధంగా రెండున్నర రూపాయలకు అమ్ముకోవడం రైతులు చరిత్రలో ఎప్పుడు చూడలేదని, తమ పొలంలో పండిన మామిడి ఇదివరకు 10 ట్రాక్టర్ లోడ్ల కాయలను రెండు రూపాయలకు అమ్ముకోవడం ఇంతకంటే మరో దారుణం ఏమి లేదని ఆమె వాపోయారు. వీటికి కమిషన్లు పోయి ఒకటిన్నర రూపాయి రావడం మరి దారుణంగా ఉందని రైతు ఎలా బ్రతకాలి అని ఆమె కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒకప్పుడు రైతే రాజు అనే నినాదం పోయి ఈరోజు బిచ్చం ఎత్తుకునే పరిస్థితి రావడం చూస్తుంటే కూటమి ప్రభుత్వానికి ఆనందంగా ఉందని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని ఆమె హితవు పలికారు. పూతలపట్టు నియోజవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఇప్పటికైనా రైతుల పట్ల కరుణించి కక్ష సాధింపు లేకుండా ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేయాలని, నియోజకవర్గంలో ఒక తెలుగుదేశం పార్టీకే కాక అందరి చేత దైవానుగ్రహంతో శాసనసభ్యులుగా అవకాశం వచ్చిన మీరు రైతుల పట్ల కరుణ చూపించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, పాలేరు రామచంద్రారెడ్డి, హరి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ధనంజయ రెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్సీపి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, ఐదు మండలాల రైతులు,ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు రామచంద్రారెడ్డి. హరి రెడ్డి. బుజిరెడ్డి. జడ్పీ వైస్ చైర్మన్ మండల కన్వీనర్ ధనంజయ రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి. రామచంద్ర. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### బంగారుపాళ్యం మండలంలోని వాహనాలపై

# 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ స్టిక్కర్ ల పై స్పెషల్ డ్రైవ్..!!

**సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు..**

**కత్తి. శ్రీనివాసులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్**

**బంగారుపాళ్యం పిఎస్**

బంగారుపాళ్యం జూన్ 24 మనం న్యూస్:బంగారుపాళ్యం మండల కేంద్రం లో కొందరు వారికీ సంబంధం లేకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' ఆర్మీ మరియు అర్టీవో అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్ గారి అదేశాల మేరకు ఈ దినం నేను మరియు సిబ్బందితో కలసి స్థానిక మండల కేంద్రం లోని బస్సు స్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ చేసి ప్రెస్, పోలీస్, ఆర్మీ మరియు ఆర్టివో స్టికర్స్ వేసుకొన్న సంభంధం లేని వ్యక్తుల వాహనాలను గుర్తించి వాటిపై స్టికర్స్ను చేరిపివేసి పై వాహనాల కి %వీఎ% యాక్ట్ చట్టం ప్రకారం సుమారు 10 వాహనాలకి కి %=౦% 2000/- వరకు జరిమానా విధించడం జరిగింది పై విధంగా ఎవరైనా 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని వారికీ చెప్పడం జరిగింది.

# దేశ ఔన్నత్యాన్ని అంతటా చాటిన యోగా..!!

**అంతర్జాతీయ యోగా మాస్టర్ బ్రహ్మ కుమార్**

కురబలకోట , జూన్ 24, మనం న్యూస్ సంపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ప్రభుత్వం యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించిందని అంతర్జాతీయ యోగా మాస్టర్, మదనపల్లికి చెందిన బ్రహ్మ కుమార్ పేర్కొన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్స వం జిల్లాలో విజయవంతంగా జరగడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లి, హార్సిలి హిల్స్ ఆ తర్వాత రాయచోటిలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో బ్రహ్మ కుమార్ యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమం విజయవంత కావడం జిల్లా కలెక్టర్ కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కడం హర్షణీయమే కాకుండా ఎంతో గర్వకారణమన్నారు. యోగా విశిష్టత ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. యోగా ప్రయోజనాలపై అవ గాహన కలిగిందన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యంతో అందరూ యోగాంధ్రను విజయవంతం చేశారన్నారు. జీవితంలో యోగా



అంతర్భాగం చేసుకోవా లన్నారు. ఆరోగ్యంగా జీవించడంలో కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సాంస్కృతిక వారస త్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికి చాటి చెప్పడంలో గౌరవ ప్రధాని సఫలీకృతులు అయ్యారన్నారు. యాక్టివ్ యోగ టీం సభ్యులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ అమలుకు ఆమోదం

మదనపల్లె, జూన్ 24,మనం న్యూస్:ఇంతకాలం మదనపల్లె మున్సిపల్ సేవలు పొందేందుకు అడ్డంకిగా ఉన్న నిబంధనలు తొలగిస్తూ ప్రభుత్వం మదనపల్లె సెలెక్షన్ గ్రేడ్ మున్సిపా లిటీ మాస్టర్ ప్లాను ఆమోదం తెలిపింది. దీనిని ధ్రువీకరిస్తూ మున్సిపల్ అధికారులు నోటీసు ద్వారా ప్రకటించారు. దీంతో ఇప్పటి దాకా కొనసాగిన గందరగోళ పరిస్థితులకు చెక్ పడింది. మదనపల్లె వాసుల కష్టాలకు చెక్ పడింది. 2024లో ప్రతిపాద నలకు ప్రభుత్వ ఆమోదంఇక నుంచి బసినికొండ-కదిరిరోడ్డు వంద అడుగులు,రాష్ట్ర హైవేగా వంద అడుగులతో శాస్త్రీ వీధినాలుగు జోన్లుగా విభజన..పెరగనున్న ఆదాయం మదనపల్లె మదనపల్లె : మదనపల్లె మున్సిపాలిటీ పరిధినినాలుగు జోన్లుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. కమర్షియల్, రెసిడె న్షియల్, మిక్స్, పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్లను తీసుకొచ్చింది. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్లో కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులు, కార్యాలయాలు, భూములు, ప్రైవేటు, ప్రభుత్వ విద్యాలయాలు, ఆస్పత్రులుటాయి. వాటికి మూడుజోన్ల నుంచి మిన హాయింపు ఉంటుంది. 2044 వరకు ఈ మాస్టర్ ప్లాన్ అమలులో ఉంటుంది.కమర్షియల్ ప్రాం తాలు అమ్మచెరువుమిట్ట నుంచి వై జంక్షన్- కదిరిరోడ్డు, గొల్లపల్లె రింగ్ రోడ్డు, కదిరి రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, బెంగళూరురోడ్డు, సీటీఎం రోడ్డు, బర్మావీధి, గాంధీ రోడ్డు, నిమ్మనపల్లె రోడ్డు, పుంగనూరు రోడ్డు,మదనపల్లె పట్టణం అప్పారావు వీధి, అవెన్యూ రోడ్డు, చిత్తూరు బస్టాండ్ నుంచి శాస్త్రీ వీధి, తట్టివారిపల్లి జంక్షన్ నుంచి వై జం క్షన్ వరకు కమర్షియల్ ప్రాంతాలుగా గుర్తించారు. ఇక్కడ కమర్షియల్ లెక్కలోనే అనుమతులు మం జూరు చేస్తారు. మిక్స్ ప్రాంతాలుకమర్షియల్, రెసిడెన్షియల్ కలిపిన ప్రాంతాల్లో చౌడే శ్వరీనగర్కు చెందిన ఐదు వీధులు, రాజానగర్, రామిరెడ్డి లేఅవుట్, రెడ్డీస్ కాలనీ మెయిన్ రోడ్డు, నక్కలదిన్నె నుంచి రామిరెడ్డిగారిపల్లి రోడ్డు, ప్యారా నగర్, కోటవీధి, అగ్రహారవీధి సందులు, వివేకానంద నగర్, హెచ్పీగ్యాస్ వీధి, లక్ష్మీనగర్ కాలనీ, ఎన్ వీఆర్ లేఅవుట్ మెయిన్ రోడ్డు ఉన్నాయి. ఈ ప్రాం తాలను వాణిజ్య, నివాస ప్రాంతాలుగా గుర్తించి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పై రెండు అం శాలకు సంబంధించిన ప్రాంతాలను మినహాయిం చగా మిగిలిన ప్రాంతాలన్నీ నివాస ప్రాంత జోన్ పరిధిలోకి వస్తాయి. ఇక వంద అడుగుల రోడ్లువ మాస్టర్ ప్లాన్లో మదనపల్లె పట్టణ నడిబొడ్డున వెళ్లేరహదారులను విస్తరిస్తారు. ఇప్పటిదాకా 40 అడు గులతో ఉన్న శాస్త్రీ వీధిని వంద అడుగుల రోడ్డుకు విస్తరించి రాష్ట్ర హైవేగా మార్చారు. చిత్తూరు బస్టాం డ్ నుంచి శాస్త్రీవీధి, రాగిమాను నుంచి మున్సిపల్ పరిధి వరకు ఈ రహదారి ఉంటుంది. అలాగే 60 అడుగుల రహదారులుగా ఉన్న అవెన్యూరోడ్డు, సీటీ ఎంరోడ్డు, గాంధీరోడ్డును వంద అడుగుల రోడ్డుగా మార్చారు. మరిన్ని లాభాలుపొన్నటిపాళెంలోని సర్వే నంబర్ 425 లో మామిడి కుండగా ఉన్న దాన్ని రెసిడెన్షియల్ చేశారు. పాత మాస్టర్ ప్లాన్లోని బీకేపల్లిలోని సర్వే నంబర్ 280లో ఉన్న స్టేడియంను గురివిచెట్టిచెరువుగా మార్చారు. అంకిశెట్టిపల్లి, చిప్పిలి, కోళ్లబైలు, పప్పిరెడ్డిగారిపల్లి, బసినికొండ, కొంత రూరల్ ప్రాంతాన్ని కొత్తగా మాస్టర్ ప్లాన్లో విలీనం చేశారు. గత మాస్టర్ ప్లాన్ అనుమతి పొందిన మేరకు మున్సిపల్ పరిధి 14.20 చదరపు కిలోమీటర్లు కాగా కొత్త ఆమోదం ప్రకారం విస్తీర్ణం 37.26 చదరపు కిలోమీటర్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అమ్మవారి సేవలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



తిరుచానూరు, జూన్ 24 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, వీ.ఐ. రాము అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




శ్రీకాళహస్తి జూన్ 24, మనం న్యూస్, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు తో కలిసి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న టువంటి బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించి సంబంధిత అధికారులు, వైద్యులతో సంప్రదించి విద్యార్థులకు మెరుగైన వైద్య%శీ% అందించాని, దీనికి కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే విష ఆహారం పిల్లలకు పెట్టడం జరిగిందని, ఇటువంటి నిర్లక్ష్యం ధోరణిని వీడాలని తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ భవిష్యత్తు వారేనన్నారు. విద్యార్థులపై అధికారుల వైఖరి ఖండించదగినదని దీనికి కారుకులైనటువంటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, గురుమూర్తి, దేవదానం, దాసరి రత్నం, మురళి, బాబు, సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నవీన్, చందు, శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు

## అల్పాహారం తీసుకున్న 16 మంది విద్యార్థులు అస్వస్థత



శ్రీకాళహస్తి జూన్ 24, మనం న్యూస్, పట్టణంలోని బీసీ హాస్టల్ లో ఉదయం అల్పాహారం తీసుకున్న 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బీసీ నాయకులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వెళ్లి వైద్యం పొందుతున్న విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉదయం అల్పాహారం ఏం పెట్టారు ఎందుకు జరిగింది అనే వివరాలను వారి ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులు మాట్లాడుతూ ఉదయం వారికి అల్పాహారంగా పులిసిపోయిన ఇడ్లీ చట్నీ ఇచ్చారని చెప్పారు. దాని వల్లే వారికి ఫుడ్ పాయిజన్ అయిందని వారు చెప్పడం జరిగింది. అనంతరం వారికి ధైర్యం చెప్పి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడటం అదేవిధంగా వారికి మెరుగైన వైద్యాన్ని అందించాల్సిందిగా డాక్టర్లను కోరిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి, రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి రాష్ట్ర బీసీ కార్యనిర్వా కార్యదర్శి ఉమేష్ రావు నివేజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం: ఎంఇఓ బాబ్జి



పాకాల, జూన్ 24,మనం న్యూస్:పాకాల మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లైబ్రరీ బుక్స్అందచేయడం జరిగిందని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లైబ్రరీ పుస్తకాలు అందచేశారు. ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థుల చేత ప్రతి ఉపాధ్యాయులు ఒక గంట పాటు చదివించాలని పేర్కొన్నారు. మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం అని ,అందుకే విద్యార్థుల చేత చదివించాలని కోరారు. లైబ్రరీ పుస్తకాలు ప్రతి రోజు ఇంటికి ఇచ్చి చదువుకొని రమ్మని ఆ కథ సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పమని ,రాయమని చెప్పారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీటిని పాఠశాల స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

## తలుపుల పి హెచ్ సి వైద్యాధికారిగా డా: గిరీష



పీలేరు జూన్ 24 మనం న్యూస్: పీలేరు మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తలుపులలో గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించిన డాక్టర్ యం రమేష్ రెడ్డి కె.వి పల్లి మండలంలోని గ్యారంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలోసదుం మండలంలో చేరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గిరీష తలుపుల పిహెచ్ సి కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా డా: గిరీషని తలుపుల వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## అమ్మవారి సేవలో కుక్కే మఠం పీఠాధిపతి శ్రీ విద్యా ప్రసన్న తీర్థ స్వామిజీ

తిరుచానూరు, జూన్ 24 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కర్ణాటకలోని కుక్కే సుబ్రమణ్య మఠం పీఠాధిపతి శ్రీ విద్యా ప్రసన్న తీర్థ స్వామిజీ మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, సూపరింటెండెంట్ ప్రసాద్, వీ.ఐ రాము అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బంగారు తిరుచ్చి పై ఊరేగిన శ్రీకృష్ణ స్వామి



తిరుచానూరు, జూన్ 24 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ కృష్ణ స్వామివారు గురువారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. స్వామివారి జన్మ నక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇందులో భాగంగా స్వామివారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు.సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారిని శోభాయమానంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీఈవో హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, విఐ రాము, ఇన్స్పెక్టర్లు చలపతి, సుబ్బారాయుడు, సుభాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీ కి పుది పట్ల విద్యార్థులు ఎంపిక



చౌడపల్లి జూన్ 24 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదిపట్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన ముగ్గురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన త్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మజ తెలిపారు 10వ తరగతి పాసైన జశ్విత పూజిత మనోజ్ కుమార్లు త్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారన్నారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం



తిరుపతి జూన్ 24 మనం న్యూస్ : శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికి లోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్దులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

## మా స్కూలు మాకు కావాలి

**శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలం శివనాధపురం గ్రామం**



మా స్కూలు మాకు కావాలంటున్న శివనాధపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శ్రీకాళహస్తి తొట్టంబేడు మండలంలోని శివనాధపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను రామచంద్రపురం గ్రామానికి మారుస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు ఈ విషయమై పిల్లలు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు శివనాధపురం నుంచి రామచంద్రపురం సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉందని పిల్లలు వచ్చి వెళ్లడానికి కష్టతరమవుతుందని మా బడి మాకు కావాల్సిందేనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రవేశాలకు 30వరకు గడువు పొడిగింపు

**కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వి. సుమతి**

తిరుపతి జూన్ 24 మనం న్యూస్ : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు గడుపు ఈనెల 30 వరకు పొడిగించినట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వి. సుమతి తెలిపారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పొందేందుకు మేలో విశ్వవిద్యాలయం ప్రకటన జారీ చేసిందన్నారు. ఈ నెల 16తో ప్రవేశాల గడువు ముగిసిందని, విద్యార్థుల సౌకర్యార్థం నెలాఖరు వరకు గడువు పెంచినట్లు వివరించారు. అగ్రికల్చర్, ఆర్గానిక్, సీడ్ టెక్నాలిజీ మరియు అగ్రి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదని, పదోతరగతిలో పొందిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు.

# ఘనంగా బలిజ సంఘం జిల్లా నేత సీతారాం పుట్టినరోజు వేడుకలు



కురబలకోట , జూన్ 24, మనం న్యూస్: బలిజ (కాపు) సంఘం జిల్లా నేత, యువ కాపు నాడు రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు, మండల టిడిపి కీలక నేత అంగళ్ళు శెట్టి సీతారాం 46వ జన్మదిన వేడుకలు అంగల్లులో టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు. కేక్ కట్ చేసే సంబరాలు నిర్వహించారు. జిల్లా నుండే కాకుండా రాయలసీమ వ్యాప్తంగా కూడా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా అంగళ్ళు శెట్టి సీతారాం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. సామాజిక న్యాయం కోసం ప్రతి రోజూ గుర్తు చేసుకుంటానన్నారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం జరగాలన్నదే తన ప్రధాన అభిమతమని చెప్పారు. ముఖ్యంగా పేద బలహీన మధ్య తరగతి వర్గాలకు వివిధ సమస్యలు ఉంటాయన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి వాటిని అటు ప్రభుత్వానికి ఇటు అధికార యంత్రాంగానికి నివేదిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింతగా ఊహించని స్థాయిలో కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అంగళ్లులో బెంగళూరు వైదేహి కార్పొరేట్ ఆసుపత్రిచే వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. బ్రాహ్మణఒడ్డుపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని సొంత నిధులతో నిర్వహించామన్నారు. అంగల్లులో ప్రతి ఇంటికి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశించామన్నారు. ఇలా వివిధ నిస్వార్థ

సేవా కార్యక్రమాలు అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చిత్తశుద్ధితో పని చేస్తామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే సాధ్యమైనంత వరకు సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. పార్టీ నాయకులు,కేడర్, కార్యకర్తల సహకారంతో వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతకుముందు కూటమి నాయకులు మాట్లాడుతూప్రజా సంక్షేమం కోసం ఆలోచించే వ్యక్తిగా సీతారాం ప్రజల మన్ననలు పొందుతున్నార న్నారు. వివాదరహితుడిగా పదిమంది మేలుకోరే నాయకుడిగా ఎదుగుతున్న సీతారాం కుటుంబానికి గ్రామంలో కూడా మంచి పేరు, పలుకు బడి ఉందన్నారు. భవిష్యత్తులో ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేస్తే వీరి కుటుంబాన్ని జనం ఆదరిస్తారన్నారు . అందరితో స్నేహితుడిలా కలిసిపోతాడన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయవంతంగా సాగడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో కూడా టిడిపి జనసేన అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దారం అనిత, మల్లికార్జున నాయుడు, కామకోటి ప్రసాద రావు, వైజీ రమణ, పి సురేంద్ర యాదవ్, వైజీ సురేంద్ర, జంగా రాఘవరెడ్డి, తిమ్మ రాయుడు, సిట్టి రాజేష్, గుర్రాల మనోజ్, కాకర్ల సుధీర్ తో పాటు టిడిపి, జనసేన, కాపు సంఘం తదితర నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే





శ్రీకాళహస్తి జూన్ 24 మనం న్యూస్: శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామి సేవలో పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్ మంగళవారం దర్శించుకున్నారు వీరికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆయనకు ఘన స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేయించారు అనంతరం మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద శేష వస్త్రం కప్పి ఆలయ వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మవాళ్ళ తీర్థప్రసాదాలను చిత్రప టాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి జిల్లా కార్యదర్శి కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్య రెడ్డి చందు ఢిల్లీ గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు

**మాజీ ఎమ్మెల్యే శ్రీ నందీశ్వర్ గౌడ్‌కి స్వాగతం పలికిన కోలా ఆనంద్**

శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి విచ్చేసిన పటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత శ్రీ నందీశ్వర్ గౌడ్ కి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న అనంతరం వారికి శేషవస్త్రం కప్పి వేద ఆశీర్వచనంతో పాటు వాయు లింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, చెందు, డిల్లీ, నాని, సిద్ధూ, గిరిధర్ సాయి, రమేష్, ఆలయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే

**బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆగ్రహం.**

**ఏరియా ఆసుపత్రి వైద్యులతో ఫోన్ లో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే.**

శ్రీకాళహస్తి, జూన్ 24,మనం న్యూస్:శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో మంగళవారం ఉదయం కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు చేసుకున్న ఘటనపై శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ లోని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో హాస్టల్ సిబ్బంది శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే అమరావతిలో ఉన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వివరించాలని ఫోన్ లో పట్టణ టీడీపీ అధ్యక్షుడు జి. విజయకుమార్, తొట్టంబేడు మండలం అధ్యక్షుడు రావెళ్ళ మునిరాజా నాయుడు లను ఆదేశించారు. అనంతరం వారి ద్వారా ఏరియా హాస్పిటల్ డాక్టర్ తో వీడియో కాల్ లో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్దులకు మెరుగైన వైద్యం అందించి డాక్టర్ పర్యవేక్షణలో ఉంచి పర్యవేక్షించాలని అదేశాలు ఇచ్చారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి సంబంధించిన హాస్టల్ వార్డెన్, సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే చరవాణి ద్వారా పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ హాస్టళ్లలోని పిల్లలకు అందించే ఆహారం విషయంలో సిబ్బంది నిర్లక్ష్య ధోరణి వహిస్తే సహించనని హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.

## జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి.

**అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్.**



శ్రీకాళహస్తి, జూన్ 24,మనం న్యూస్.:జూలై 5న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మంగళవారం లోక్ ఆధాలాత్ పై

న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూసుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్ , క్రిమినల్, చెక్ బౌన్స్, తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అఫీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. జూలై 5వ తేదీ 9 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రధానికి మెమోరాండం.



కలికిరి జూన్ 24 మనం న్యూస్ :ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్ల ఫెడరేషన్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో 2025 కేంద్ర బడ్జెట్ లో పెన్షనర్ల సవరణపై కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్ ప్రవేశ పెట్టిన నేపథ్యంలో మంగళవారం సంఘం సభ్యులు కలిసి కే. మధుసూదన్ రావు ద్వారా ప్రధానమంత్రి కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్. రాజగోపాల్ రెడ్డి, జిల్లా సెక్రటరీ వీ. శంకరయ్య, రాష్ట్ర కార్యదర్శి సీ. సురేంద్ర రెడ్డి,రాయచోటి కన్వీనర్ సీ.ఆర్.వీ సుబ్రమణ్యం, కే. కృష్ణమూర్తి, ఎం.రాజగోపాల్,ఎల్.రామమూర్తినాయుడు, బీ.వెంకటరమణ, ఎం ఆంజనేయులు, కే.కృష్ణయ్య పాల్గొన్నారు.

## దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. క్రిస్టల్ దాస్.



సత్యవేడు, జూన్ 24,మనం న్యూస్. మండలం లోని దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ ఎస్ క్రిస్టల్ దాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ క్రిస్టల్ దాస్ ఇక్కడికి వచ్చారు.ఆయన తో పాటు సీనియర్ అసిస్టెంట్గా పిచ్చాటూరు పీహెచ్సీ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చిన కరుణాకర్,చిత్తూరు జిల్లా విజయపురం పిహెచ్సి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చిన మురళి లు కూడా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

## శ్రీకాళహస్తిఏరియాఆసుపత్రి లో విద్యార్థులను పరామర్శించిన వడ్ల తంగాల్.



శ్రీకాళహస్తి, జూన్ 3,మనం న్యూస్. బీసీ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ గురై గురైన 16 మంది బీసీ విద్యార్థులను ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది ట్రీట్మెంట్ ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని పర్యవేక్షణలో ఉన్న డాక్టర్ల కు చెప్పడం జరిగింది. ఈ ఘటన పై విచారణ జరిపి ప్రభుత్వం బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఏర్పేడు మండల వైసిపి ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

రామసముద్రం, జూన్ 24 మనం న్యూస్::రామసముద్రం పోలీస్ స్టేషన్ ను మదనపల్లి డిఎస్పి మహేంద్ర మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ వున్న కేసుల వివరాలను ఎస్సై రమేష్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్తానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పోలీస్ సిబ్బందికి తెలిపారు.గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాలు అవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి రోడ్లపై వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ఎటువంటి మత్తు పదార్థాలను వినియోగించారాదని సూచించారు. ఎవరైనా పోలీసుల సూచనల నిభందనలను అధిక్రమిస్తే పోలీస్ చట్టం ఉల్లంఘనపై వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలని, హెల్మెట్ దరించకుండా వాహనాలు నడిపుతూ ప్రమాదం జరిగితే ముందుగా తలకు గాయం తగులుతుందని తెలిపారు.ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేకుండా వాహణాలను నడుపుతున్న వారికి ఎక్కువగా తల బాగంపైనే తీవ్ర గాయాలతో మరణిస్తున్న వారు ఎక్కువగా వున్నారు అని డిఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లోకేష్, కిరణ్, కానిస్టేబుల్స్ బాలాజీ, పురుషోత్తం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కంచెర్ల రామయ్యకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళి..



పూతలపట్టు జూన్ 24బీ(మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచెర్ల శ్రీకాంత్ తండ్రి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ కంచెర్ల రామయ్య (ఈనాడు రామయ్య) మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంచెర్ల రామయ్య చిత్రపటానికి "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు" పుష్పాంజలి ఘటించారు. తరువాత ఎమ్మెల్సీ శ్రీకాంత్ ని వ్యక్తిగతంగా పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయుడుగా, విద్యావేత్తగా రామయ్య వివిధ రంగాలకు అందించిన సేవలను స్మరించుకుంటూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కంచెర్ల రామయ్య మరణం ఎంతో బాధాకరం, ఆయన లేని లోటు పార్టీకి, వారి కుటుంబానికి తీర్చ లేనిది అని అన్నారు. జర్నలిస్టుగా, విద్యావేత్తగా ప్రజా సమస్యల పరిష్కారంకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అని తెలిపారు. సమాజానికి అంకితభావంతో పని చేసిన ఆయన, తెలుగు జర్నలిజంకు నిలువెత్తు స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, నాయకులు దేవాజీ, ధరణీ తదితరులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐ టి కి ముగ్గురు మోడల్ విద్యార్థులు ఎంపిక





చిన్నగొట్టిగల్లు (యర్రావారిపాలెం)జూన్ 24మనం న్యూస్: తిరుపతిజిల్లా, యర్రావారిపాలెం మండలకేంద్రం లో ఉన్న ఏపి మోడల్ స్కూల్ నుంచి ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటి కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ బి సరళ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు స్కూల్ కమిటీ చైర్మన్, కమిటీసభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు. మోడల్ స్కూల్ నందు ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉన్నతప్రమాణాల తో విద్యను అందిచడంవలన మోడల్ స్కూల్ మంచి ఫలితాలను సాధించిందన్నారు. తమపిల్లలకు ట్రిపుల్ ఐటి లో సీటు రావడంతో ఆనందం గా ఉందని పిల్లలతల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## మామిడి రైతులకు మద్దతుగా బీసీవై పోరాటం!

మామిడి రైతుల కోసం ఆర్సీవై పోరాటం..ఈ నెల 25న ప్రత్యక్ష ఆందోళన.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మామిడి ధర పతనమైంది, కిలో 5 కూడా పలకడం లేదు.. ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉంది.. రైతులకు మద్దతుగా నిలిచే బాధ్యతను బీసీవై పార్టీ తీసుకుంది.. కనీస మద్దతు ధర రూ 15 ఇవ్వాలి మామిడి రైతుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి.. మొదటి కొనుగోలు ప్రాధాన్యత స్థానిక రైతులకే ఇవ్వాలి..ఈ డిమాండ్లు సాధనలో భాగంగా ఈ నెల 25వ తేదీ (బుధవారం) ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మామిడి కొనుగోలు కంపెనీల వద్ద రైతులతో కలిసి పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ గారు ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటారు.. రైతు సోదరులు తరలిరండి.. మన సమస్యపై మనం ఉద్యమిద్దాం!

## వ్యభిచారం చేసైనా అప్పు తీర్చాలని ఒత్తిడి

### లక్ష అప్పుకు పదిలక్షలు వడ్డీ వసూలు చేసిన జలగలు




మదనపల్లె, జూన్ 24,మనం న్యూస్. మదనపల్లిలో వందల సంఖ్యలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న చర్యలు శూన్యం ఖాళీ చెక్కులతో కోర్టు కేసులు అంటూ బెదిరింపులు..అప్పు రూ.లక్ష.. వడ్డీ రూ.10 లక్షలుఅవసరానికి ఆనంద్ అనే వ్యక్తి వద్ద రూ.లక్ష అప్పుతీసుకుంటే ఏకంగా రూ.10 లక్షలు వడ్డీ వసూలుచేశారని మదనపల్లె రెడ్డీస్ కాలనీకి చెందిన గౌరీఆరోపించారు. మంగళవారం మదనపల్లె ప్రెస్ క్లబ్లోబాధితురాలు మాట్లాడారు. వడ్డీ కట్టించుకున్నదేకాక తనను బ్రోకరైజ్ చేయమన్నారని బాధితురాలుకన్నీటి పర్యంతమయ్యారు. వడ్డీకోసం తమ రక్తంపీల్చేస్తున్నారని వడ్డీ రాకాసురుల నుంచి రక్షణకల్పించమని పోలీస్ స్టేషన్ కి వెళ్తే పోలీసులు న్యాయంచేయలేదని వాపోయారు.

## పూతలపట్టు నియోజకవర్గం...

### మామిడి ధర లేక రోడ్డు పైన పడి ఉన్న మామిడి కాయలు.

### రైతులు ఎలా బతకాలి...వైసీపీ నాయకులు ధర్నా

బంగారుపాళ్యం. తవణంపల్లి జూన్ 24 మనం న్యూస్:కేజీ మామిడి రెండు రూపాయలు... నిరసన తెలిపిన రైతులు అరగొండ- బంగారుపాలెం జాతీయ రహదారి సమీపంలో మంగళవారం గాజులపల్లి వద్ద రైతులు నిరసన తెలిపారు. రైతులు పండించిన మామిడి పంటకు కిలో రూ 2. 50 రూపాయలు చెల్లిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యాలు తెలియజేయడంతో... రైతులు ఆగ్రహించి మామిడి కాయలను నడిరోడ్డుపై పోసి నిరసన తెలిపారు. మరోవైపు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి కిలో 12 రూపాయలకు కొనుగోలు చేయాలని తీర్మానించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ.... పరిశ్రమల యాజమాన్యాలు మేము చెప్పినదే ధర లేకుంటే పంటను తీసుకు వెళ్లిపోండి అని తేల్చి చెప్పడంతో రైతులు నిరసన చేపట్టారు. మరోవైపు బంగారుపాలెం మార్కెట్ మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

## బిఎస్పి నియోజకవర్గ పి నూతన కార్యవర్గం ఎంపిక



పలమనేరు, జూన్ 24,మనం న్యూస్:మంగళవారం మధ్యాహ్నం 12 గం, లకు బహుజన సమాజ్ పార్టీ పలమనేరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి శివాడి గోవిందు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమూరు గుర్రప్ప (రిటైర్డ్ జడ్జి) మరియు అతిధులుగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి. సురేంద్రబాబు, జిల్లా ఇన్చార్జిలు , బ్రాహ్మణపల్లి లోకనాథం, జిల్లా కోశాధికారి %ు% ఆఫీస్ సెక్రటరీ మద్దెల బాబు, హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజనుల సమస్యలకు రాజ్యాధికారం లేకపోవడమేనన్నారు అధిక శాతంగా ఉన్న బహుజన కులాలు పాలితులుగా ఉండబట్టే తక్కువ శాతం గా ఉన్న ఆధిపత్య కులాలు పాలకులుగా మారి నిత్యం మనపై దౌర్జన్యాలు, హత్యలు, హత్యాకాండలు చేస్తూనే ఉన్నారని కావున మనం పాలకులుగా మారాలన్నారు. అందుకోసం బహుజన సమాజ్ పార్టీని నిర్మాణపరంగా బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పలమనేరు అసెంబ్లీ కమిటీని ఎంపిక చేసారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ అధ్యక్షులు,మునిరత్నం, అసెంబ్లీ ఇంచార్జి అమర్ నారాయణ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు జంగం దొరస్వామి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పి, చంద్ర, పెద్దపంజాని మండల అధ్యక్షులు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో క్రీడా భారతి జాతీయ కార్యదర్శి మధుమేఘనాథ్ పర్యటన



మదనపల్లె, జూన్ 24,మనం న్యూస్: మదనపల్లె రెడ్డీస్ కాలనీ లోని ఎస్వీ స్పోర్ట్స్ అరేనా లో అన్నమయ్య జిల్లా క్రీడా భారతి సమావేశానికి జాతీయ క్రీడా భారతి సహా కార్యదర్శి మధుమేఘనాథ్ (కలకత్తా)ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధుమేఘనాథ్ పలు సూచనలు తెలియజేశారు. ముఖ్యం గా క్రీడా భారతి ముఖ్య ఉద్దేశం ఆటలు ఆడాలి,ఆనందం గా ఉండాలి,ఆరోగ్యం గా ఉండాలి అని తెలియజేశారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కేంద్ర కమిటీలు ఏర్పాటుచేయాలని, క్రీడాకారులను క్రీడల్లో ప్రోత్సహించాలని తెలిపారు, అసోసియేషన్ లతో మమేకమై ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా భారతి రాష్ట్ర కార్యదర్శి ధనంజేయ రెడ్డి, సహ కార్యదర్శి సురేంద్ర, అన్నమయ్య జిల్లా క్రీడా భారతి అధ్యక్ష కార్యదర్శి లు, దిలీప్, నరేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ విజయకుమార్, విష్ణు చైతన్య , జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మురళీధర్, మదనపల్లె కేంద్ర కార్యదర్శి బాలాజీ, షూటింగ్ బాల్ గోల్డ్ మెడలిస్ట్ యూసఫ్, బ్యాడ్మింటన్ కోచ్ మహేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు , బాలాజీ, చలపతి రెడ్డి, మణి, గురు లు పాల్గొన్నారు.

## కమతంపల్ల ప్రాథమిక పాఠశాల లో ఒకే రోజు 21 మంది విద్యార్థులు చేరిక

### ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలకు....

### ఉపాధ్యాయులను అభినందించిన ఎం.ఇ.ఓ




రామసముద్రం, జూన్ 24,మనం న్యూస్.రామసముద్రం మండలం లోని ఓ కుగ్రామమైన కమతం పల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఒకే రోజు 21 మంది విద్యార్థులు చేరారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలో చేరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫాం, గుణాత్మక విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం లాంటి వసతుల పట్ల ఆకర్షితులై చేరినట్లు ఆ పాఠశాల హెడ్మాస్టర్ పఠాన్ మహమ్మద్ ఖాన్, సీనియర్ ఉపాధ్యాయులు జ్యోతి, లక్ష్మి దేవి, సయ్యద్ బాష లు తెలిపారు. కాగా మంగళవారం ఆ పాఠశాల ను సందర్శించిన ఎంఇఓ హేమలత హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## పీలేరు ఎంవీఐ తనిఖీల్లో రెండు ట్రాక్టర్లు సీజ్ 12,500 రూ" జరిమానా.



కలికిరి జూన్ 24 మనం న్యూస్ :పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి కలికిరి లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనికారణంగా ఇద్దరికి 12,500 రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను కలికిరి పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీలేరు ఆర్టీఓ కార్యాలయ పరిధిలో వాహనదారులు రికార్డులు, లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ రవి సిబ్బంది పాల్గొన్నారు

## ఫార్మాసిస్ట్ తారక్ నాథ్ కు సన్మానం.



శ్రీకాళహస్తి, జూన్ 24,మనం న్యూస్:శ్రీకాళహస్తి హోమియో ఆసుపత్రి లో ఏడు సంవత్సరాలు సుదీర్ఘ సేవలు అందించిన ఫార్మాసిస్ట్ టి.తారక్ నాథ్ ను పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఆయన పుత్తూరు నందు పనిచేస్తున్నా ఆయన శ్రీకాళహస్తి ప్రజలకు అందించిన సేవలకు గుర్తుగా ఆయనను పట్టణ ప్రజలు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది మంగళవారం ఆయనను సన్మానించారు. వారు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తారక్ నాథ్ మాట్లాడుతూ మానవసేవ మాధవ సేవ అని, శ్రీకాళహస్తిలో పనిచేసిన రోజులు జీవితంలో గుర్తుండి పోతాయి అని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి హోమియో వైద్యులు డాక్టర్ లావణ్య, విశ్రాంత పిహెచ్ ఓ జి. రామారావు,ప్రజానాట్యమండలి చారులత, సిపిఐ గురవయ్య సిపిఐ గోపి. ముని చందు. భారతి కోలా ప్రేమ ఆశా వర్కర్స్. హాస్పిటల్ నర్సులు సెక్యూరిటీ సిబ్బంది శానిటైజ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు తప్పనిసరిగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలి

పీలేరు జూన్ 24 మనం న్యూస్: వాహనదారులు తప్పనిసరిగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మంగళవారం వాహనాలు తనిఖీలు భాగంగా కడప రోడ్డు మార్గంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీచేశారు ఎస్ఐ లోకేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. యువత వాహనాలను అధిక వేగంతో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అతివేగం ప్రమాదకరమని. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. వాహనాలకు సరైన పత్రాలు లేని వారికి ఫైన్లు విధించారు.

## బ్రిటిష్ హై కమిషనర్ ను కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి చౌదరి



తిరుపతి జూన్ 24 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ మరియు తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యములో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ (వాణిజ్య విభాగము) చెందిన గారెత్ విన్ ఓవెన్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు సత్కరించడం జరిగింది. తిరుపతి పరిసర ప్రాంతములోని ముఖ్యమైన సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారస్తుల ను కలిశారు ఈ సందర్భంగా బ్రిటిష్ హై కమిషనర్ మాట్లాడుతూ, బ్రిటన్ నందు వ్యాపారములు స్థాపించి, అభివృద్ధి చేయవలెనని తెలియజేస్తూ, వ్యాపారస్తులకు ఇవ్వబడినటువంటి అన్నీ రకాల సౌకర్యాలను వివరముగా తెలియజేశారు. రాయలసీమ జోన్ చైర్మన్ మరియు జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి చౌదరి, ముంద్లూరు సూర్య, హోటల్ సింధూరి పార్క్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, శశిధర్ బాబు మరియు సిఐఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజయ్ గళ్ళ పాల్గొన్నారు

## రెండో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



శాంతిపురం మండలం జూన్ 24 మనం న్యూస్:ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రెండవ దఫా అడ్మిషన్ల కొరకు ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ ఆన్లైన్ ద్వారా లేదా మీసేవ కేంద్రాల్లో విద్యార్థులు దరఖాస్తు చేసుకునే విధానం ప్రారంభం అయిందని శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శేషారెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రవేశాల కొరకు ఆసక్తిగల విద్యార్థులు

జూలై 15వ తేదీ లోపు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.అలాగే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను జూలై 17వ తేదీ తేదీలోపు శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు అప్లికేషన్ వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కళాశాల నందు జూలై 21వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరైన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా ఆన్లైన్ ఆధారంగా అడ్మిషన్లు మంజూరు చేయబడు తుందన్నారు.కావున విద్యార్థులు తమ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేసి,అవసరమైన పత్రాలతో శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో హాజరుకావాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఐదు మందికి గాయాలు



చౌడేపల్లి జూన్ 24 మనం న్యూస్: ట్రాక్టర్ బోల్తా పడి 5 మంది గాయపడ్డ సంఘటన మంగళవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిలో ఊటూరు వద్ద ఓ ట్రాక్టర్ పొలాల్లోకి అదుపుతప్పి వెళ్లి బోల్తా పడింది ఈ ప్రమాదంలో సోమల మండలం బోనమందకు చెందిన గంగాదేవి 45 భవాని 32 నందిని 35 కీర్తన 4 ఖుషి 4 లకు గాయాలయ్యాయి వారిలో గంగాదేవి నందిని ల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది వారందరినీ స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం 108 సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కాగా వీరు బోయకొండ గంగమ్మ దర్శనార్థం వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన జరిగింది విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ నాగేశ్వరరావు సిబ్బందితో వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు

## సచివాలయ ఉద్యోగస్తుల ఆందోళన



పుంగనూరు జూన్ 24 మనం న్యూస్:గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు అయినటువంటి పుంగనూరు చౌడేపల్లి కి సంబంధించినటువంటి అన్ని శాఖల వారు మంగళవారం మండల కార్యాలయం పుంగునూరు వద్ద జీవో నెంబర్ 5 యందు గల స్థానిక మండలాల విషయం గురించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పుంగనూరు మండల అభివృద్ధి అధికారి ఇరు మండలాలు అయిన పుంగనూరు చౌడేపల్లి గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు వినతి పత్రాలని అన్ని శాఖల వారు కలిపి అందజేశారు ఈ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించిన గ్రామ సచివాలయ ఉద్యోగస్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బదిలీల పేరుతో చిన్న ఉద్యోగస్తులు అయిన తమకు స్థానిక మండలాల లకు బదిలీలు యందు నిషేధం చేయడం బాధాకరమని వ్యక్తం చేశారు కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వార్డు సచివాలయ ఉద్యోగులకు సోమవారం విడుదల చేసిన ఉత్తర్వులు లాగే స్థానిక మండలాలలో బదిలీలకు అవకాశం ఇవ్వాలి అని కోరుతున్నారు ఒకే తల్లికి బిడ్డలాంటి %+టాబొ% శాఖకు సంబంధించిన గ్రామ వార్డు ఉద్యోగులను వేరువేరుగా చూడడం సరికాదని ఇందుమూలంగా విన్నవించుకున్నారు.